ప్రజాశక్తి
గురువారం 12 అక్టోబర్ 2023 5
అనంతపురం

సిపిఎం నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

◆ ఎక్కడికక్కడ సిపిఎం నాయకుల అరెస్టు
◆ సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులు చేస్తారా..?

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు నగరపాలక కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కార్యాలయం వద్దకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు చేరుకుని ధర్నాకు దిగారు. కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకునేందుకు కార్యాలయం లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారిని అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. సిపిఎం నగర నాయకులు ప్రకాష్, వలీ, వెంకటనారాయణ, మసూద్, ముస్కిన్, రాజు, బాలకష్ణ, ఎన్టీఆర్ శీనా, గపూర్, ఎస్కె.మహమ్మద్, ఆటో శివ, నాగరాజు, కుమార్, అమీర్, షర్మాస్, షరీఫ్, లక్ష్మీదేవి పద్మావతి, వరలక్ష్మి, మాబున్నీ, షబానా ఫక్రుని తదితరులను అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. అంతకుముందే సిపిఎం ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డిని ఇంటి వద్దనే అరెస్టు చేసి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కౌన్సిల్ మీట్ ముగిసిన అనంతరం సిపిఎం నాయకులను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ నగర పాలకవర్గం సమస్యలను పరిష్కరించడంలో పూర్తి స్థాయిలో విఫలం అయ్యిందన్నారు. సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్న తమను పోలీసుల ద్వారా అరెస్టు చేయించడం దుర్మార్గం అన్నారు. నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులు, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా వారి నుంచి ఎలాంటి స్పందనా లేదన్నారు. టవర్‌క్లాక్ దగ్గర ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ బందెల దొడ్డి కంటే అధ్వానంగా ఉందన్నారు. బాడుగల రూపంలో కోట్లాది రూపాయలు వస్తున్నా దాని అభివృద్ధి కోసం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అనంతపురం నగరం విస్తీర్ణంకు అనుగునంగా కార్మికుల సంఖ్యను పెంచాల్సుందన్నారు. చెత్త పన్నును రద్దు చేసి, ఇళ్ల గుత్తలు తగ్గించాలన్నారు. వీధి కుక్కలు, పందులు, పశువులను వెంటనే అనంతపురం నగరం నుంచి దూరంగా తరలించాలన్నారు. సెంట్రల్ పార్కును కాపాడి సుందరీకరణ చేయాలన్నారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నడిమి వంక రక్షణ గోడులు, నడిమి వంక, పెద్ద వంక, మరువ వంక పూడికతీత పనులను చేపట్టాలన్నారు. తిక్క రంగయ్య స్వామి గుడి నుంచి తపోవనంకు వెళ్లే దారిని బాగు చేయాలన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అనేక వాయిదాల తరువాత నేడు గృహ ప్రవేశాలకు ముహూర్తం కుదిరింది. అనంతపురం జిల్లాలో తాడిపత్రిలోని సజ్జలదిన్నె గ్రామ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా దీనిని ప్రారంభించనున్నారు. రెండు సంవత్సరాలుగా ముహుర్తాలు పెట్టడం, తరువాత వాయిదా వేయడం జరుగుతూ వచ్చింది. అయితే ఇప్పుడు వాటిని ప్రారంభించేందుకు సిద్ధం అయ్యారు.

ఎట్టకేలకు గృహోత్సవాలు

◆ 'అనంత' సజ్జలదిన్నెలో వర్చువల్‌గా ప్రారంభం
◆ ఇంకా చాలా వరకు పెండింగ్‌లో నిర్మాణాలు
◆ కాలనీల్లో మౌలిక వసతుల సమస్య

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా 1,00328 గృహ పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో 76,169 గృహాలు మంజూరయ్యాయి. ఇప్పటికి 20,345 గృహాలు ఇప్పటికే పూర్తయ్యాయి. అనంతపురం నియోజకవర్గం పరిధిలో 2275, గుంతకల్లు నియోజకవర్గం పరిధిలో 3126 గృహాలు, శింగనమల నియోజకవర్గం పరిధిలో 2298 గృహాలు, తాడిపత్రిలో 1265, రాప్తాడులో 3013, కళ్యాణదుర్గంలో 1789, రాయదుర్గంలో 1522, ఉరవకొండలో 5075 గృహాలు పూర్తయ్యాయి. మొత్తంగా 20,345 గృహాలు పూర్తయ్యాయి. ఇంకా 55,824 గృహ నిర్మాణాలు పూర్తవ్వాల్సి ఉంది.

ఇంకా పూర్తవని మౌలిక సదుపాయాలు

జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాల కల్పన పూర్తవలేదు. మొత్తం 216 కాలనీల్లో నీటి సరఫరా కోసం పనులు చేపడితే ఇంకా సగం కాలనీల్లో పూర్తవలేదు. 508 పనులు చేపడితే అవి కూడా సగానికి సగం పూర్తవలేదు. ముఖ్యమంత్రి ప్రారంభించే సజ్జలదిన్నె కాలనీలోనూ ఇంకా మౌలిక సదుపాయల కల్పన పూర్తవలేదు. అంతర్గత రహదారులు పూర్తవ్వాల్సిఉంది. ఇళ్ల నిర్మాణాలు కొంతవరకే పూర్తయ్యాయి. అనేక కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోలేదు.

గతేడాది ఉగాదిలోనే ప్రారంభిస్తాం

ఇళ్ల నిర్మాణాలను గతేడాది ఉగాదిలోనే ప్రారంభిస్తామని హడావుడి నడిచింది. తరువాత ఇది వాయిదా పడింది. అనంతరం మరో రెండు పర్యాయాలు తేదీలు ఖరారైనప్పటికీ పూర్తవకపోవడంతో వాయిదాలుపడ్డాయి. ఎట్టకేలకు మూడో వంతు వరకు ఇళ్లు పూర్తయ్యాయి. తక్కిన ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాల్సి ఉంది. కొన్ని చోట్ల కేటగిరి-3 కింద చేపట్టిన ఇళ్లు కూడా పూర్తవలేదు. కాంట్రాక్టర్లకు ఇళ్ల నిర్మాణాలు అప్పగించినప్పటికీ అవి కొంత వరకు మాత్రమే పురోగతి సాధించాయి. ఆ కాలనీల్లోనూ ఇళ్ళ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని లే అవుట్లలో ప్రారంభానికే నోచుకోలేదు. అనంతపురం నగరం పరిధిలో ఒక లేఅవుట్‌లోనే సుమారు ఐదు వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కాని స్థలం అనుకూలంగా లేకపోవడంతో ఆ లేఅవుట్‌ను రద్దు చేశారు. ఆ స్థానంలో కొంత లేఅవుట్ ఇప్పటికీ గుర్తించలేదు. దీంతో నగరంలో ఐదు వేల మంది ఇంకా ఇంటి స్థలం కోసం ఎదురు చూస్తేనే ఉన్నారు.

హెచ్‌ఎల్‌సి కాలువ కింద సాగుచేసిన పంటలను కాపాడాలి : సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హెచ్ఎల్సి కాలువ కింద సాగు చేసిన పంటలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ ఏడాది తుంగభద్ర డ్యామ్‌లో 100 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉందని చెబుతున్న అధికారులు పంటల సాగుకు నీరు ఇవ్వలేమని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హెచ్ఎల్సి ఆధునికరణ పనులు 14 సంవత్సరాలుగా కొనసాగుతుండడం జిల్లా ప్రజలకు శాపంగా మారిందన్నారు. కాలువ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం, అవసరమైన సిబ్బంది, లస్కర్ల కొరత ఎక్కువగా ఉండడం దారుణమన్నారు. వర్షాలు రాకపోవడంతో మెట్ట ప్రాంత సాగు పూర్తిగా తగ్గిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించి ఆయకట్టుకు నీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. హెచ్ఎల్సి కాలువ కింద వరి పంటతో పాటు మిరప పెద్ద ఎత్తున సాగు అయిందన్నారు. అర్ధాంతరంగా నీరు నిలిపేస్తే కోట్ల రూపాయలు రైతులను నష్టపోతారని తెలిపారు. కావున పంట పూర్తయ్యే వరకు సాగునీరు ఇవ్వాలని అందుకు అవసరమైతే కర్నాటక ప్రభుత్వంతో చర్చించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షురాలు విజయ తెలిపారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా మహాసభలు ముగిశాయి. బుధవారం నూతన కమిటీని ప్రకటించారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా అధ్యక్షురాలుగా కె.శ్రీలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.వెంకటలక్ష్మి, కార్యదర్శిగా మల్లేశ్వరి, జాయింట్ సెక్రటరీగా బి.రాధా, కోశాధికారిగా త్రివేణితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ విధానంతో నష్టం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి పరమేష్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ విధానంతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఎస్ఎఫ్ఐ అనంతపురం 26వ నగర మహాసభలను ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓతూరు పరమేష్, సిద్ధు, తరిమెల గిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ విధానాన్ని ప్రవేశపెట్టి డిగ్రీ విద్యను అస్తవ్యస్తం చేసిందన్నారు. ఇంటర్షిప్ పేరుతో విద్యార్థులకు చదివిన చదువుకు సంబంధం లేకుండా సర్వేల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మేజర్ మైనర్ సబ్జెక్టు విధానంతో విద్యార్థులకు ఏమి చదవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. రెండు సంవత్సరాలు చదివితే డిప్లొమో, మూడు సంవత్సరాలు చదివితే డిగ్రీ, నాలుగు సంవత్సరాలు చదివితే హానర్స్ డిగ్రీ పేరుతో డిగ్రీ విద్య స్థాయిని దిగజార్చారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యలపై ఉద్యమించడానికి అనంతపురం నగర కమిటీని ఈ మహాసభ ద్వారా 19 మందితో ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన నగర కార్యదర్శిగా శివ, అధ్యక్షులుగా భీమేష్, నగర ఉపాధ్యక్షులుగా బసవరాజు, గౌసియా, రజిత, నగర సహాయ కార్యదర్శిలు షాను, శివమ్మ, రంగస్వామి, ప్రవీణ్, మాదేష్, నగర కమిటీ సభ్యులుగా నరసింహ, నందన్, హరీష్, మానస, ఫీబ, సాత్విక, విజయ్, కిరణ్, అఖిల్, నవీన్, రేణుకలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గౌతమి, సంధ్యారాణి, ఛార్మి, అరుణకుమారి, లహరిక, అనిల్, ప్రసాద్, కళ్యాణ్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ నాయకులతో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్

నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీ నాయకులు

విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిద్దాం

వామపక్ష పార్టీల నేతలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలను ఐక్యంగా వ్యతిరేకించి, పెంచిన ఛార్జీలు ఉప సంహరించుకునేంత వరకు ఐక్యంగా ఉద్యమిద్దామని వామపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణలు, ప్రజలపై పడుతున్న భారాలను తెలియజేసేందుకు వామపక్ష పార్టీలు చేపట్టిన ప్రచార పోరాటం బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. రైల్వే స్టేషన్ నుంచి నిర్వహించిన ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ హాజరై ప్రారంభించారు. రైల్వే స్టేషన్ నుంచి రామచంద్రనగర్ చంద్రా హాస్పిటల్, ఆర్‌టిసి బస్టాండ్, కేర్,క్యూర్ ఆసుపత్రి వరకు నిర్వహించారు. సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీధిసభలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సర్‌ఛార్జీలు, ట్రూఅప్, అదనపు ఛార్జీలతో విద్యుత్ భారాలను మోపుతూ ప్రజల నడ్డిని విరుస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తూచతప్పకుండా అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు పొడిచే చర్యలు ప్రభుత్వం అనుసరించడం దుర్మార్గంగా ఉందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీధి సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వీరనారప్ప, సిపిఎం జిల్లా నాయకులు వై.వెంకటనారాయణ, ముస్కిన్, నగర నాయకులు వలీ, ప్రకాష్, ఎన్టీఆర్ శీన, లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, అల్లీపీరా, మునాఫ్, జయలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, నగర కార్యదర్శి శివ, సిపిఎం నాయకులు నిజాం, శివ, షరీఫ్, మోహన్, పీరా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం,పరిశోధనలతో గుర్తింపు : విసి

ప్రజాశక్తి -అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

నిరంతర అధ్యయనం, పరిశోధనలతో గుర్తింపు, సమాజానికి మేలు జరుగుతుందని జెఎన్‌టియు విసి రంగజనార్ధన తెలిపారు. జెఎన్‌టియు ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో బుధవారం నాడు "వాతావరణం-కాస్మిక్ ఎనర్జీ డిటెక్టర్‌లో గెలాక్సీ కాస్మిక్ కిరణాల రవాణా సమీకరణంపై అధ్యయనం" అన్న అంశంపై గణిత విభాగ ఆచార్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విసి రంగ జనార్ధన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.శైలాకుమారి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా ఒక పోర్టబుల్ మ్యూయాన్ డిటెక్టర్‌ను తయారు చేయవచ్చని చెప్పారు. కాస్మిక్ కిరణాలను గుర్తించడం కోసం సీసపు షీట్‌లో రెండు గీగర్ ట్యూబ్‌లను కలిగి ఉంటాయన్నారు. సిస్టమ్ గుర్తింపు ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, ప్రతికూల రేట్లను తగ్గించడానికి యాదచ్ఛిక సర్క్యూట్ లాజిక్‌ను ఉపయోగిస్తుందని తెలిపారు. అదనంగా, పరికరం ఉష్ణోగ్రత, తేమ, అక్షాంశం, రేఖాంశం, వాతావరణ పీడనంపై డేటాను సేకరించడానికి సెన్సార్లను కలిగి ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాల కలయిక మ్యూయాన్‌లు, పరిసర వాతావరణంతో వాటి పరస్పర చర్యలను అధ్యయనం చేయడానికి సమగ్రమైన, బహుముఖ పరిష్కారాన్ని అందిస్తుంది అని తెలిపారు. కాస్మిక్ కిరణాలు, ప్రోటాన్లు, భారీ అయాన్లు వంటి అధిక-శక్తి కణాలు, క్యాన్సర్ చికిత్స కోసం రేడియేషన్ థెరపీలో ఉపయోగించే కణాలకు సమానమైన లక్షణాలను కలిగి ఉంటాయన్నారు. ప్రోటాన్ థెరపీ, కార్బన్ అయాన్ థెరపీతో సహా పార్టికల్ థెరపీ అనేది క్యాన్సర్ చికిత్స ఒక రూపం అన్నారు. ఇది క్యాన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకోవడానికి, నాశనం చేయడానికి క్రియాత్మకమైన కణాలను ఉపయోగిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు చేసినందుకు డాక్టర్ ఎ.శైలా కుమారి, వారి బందాన్ని విసి రంగజనార్ధన, రెక్టార్ ఆచార్య ఎం.విజయ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు భువనవిజయ, ఆర్.పద్మ సువర్ణ, రీసర్చ్ కాలర్ ఆర్.రాఘవేంద్ర పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జడ్జి దీన

అనంతపురం కలెక్టరేట్ : మహిళలు పరుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి దీన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కురుగుంట బాలికల కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి రెడ్స్ సంస్థ అధినేత్రి భానుజ అధ్యక్షత వహించగా సీనియర్ సివిల్ జడ్జి దీన, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ రామలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ అపర్ణ, ఉదయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభపరిణామం అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరజమ్మ మాట్లాడుతూ బాలికలందరూ క్రమ శిక్షణతో మంచి ప్రవర్తన కలిగి ఉంటే అదే మీ భవితకు బంగారు బాట వేస్తుందన్నారు. సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ రామలక్ష్మి మాట్లాడుతూ బాలల కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నడుస్తోందన్నారు.బాలికలు ఏ ఆపద సమయాల్లోనైనా 1098 నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే అక్కడికి పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది వచ్చి రక్షణగా నిలుస్తారని తెలిపారు. ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి మాట్లాడుతూ బాలికలకు నాలుగు హక్కులు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని ఉన్నత విద్యలో రాణించాలన్నారు. రెడ్స్ భానుజ మాట్లాడుతూ ఒంటిర మహిళల గురించి రెడ్స్ ప్రత్యేకంగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బాల్య వివాహాలపై ప్రదర్శించిన నాటిక, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పోస్టర్లు విడుదల చేస్తున్న జడ్జి దీన, తదితరులు

'ఉపాధి'ని నిర్వీర్యం చేసే కుట్ర

డ్వామా పీడీ కార్యాలయం వద్ద వ్యకాసం ధర్నా

డ్వామా పీడీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కూలీలకు ఎంతో ఉపయోగంగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి నిధులను తగ్గించి దానిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి, బడ్జెట్లో రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, పట్టణాలకు ఉపాధి హామీ విస్తరించాలని కోరుతూ బుధవారం నాడు డ్వామా పీడీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గిస్తూ, ఆన్లైన్లో రకరకాల మార్పులు చేయడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం దీనిని పూర్తిగా రద్దు చేసే కుట్రకు పూనుకుంటోందనే అనుమానం వ్యక్తం అవుతోందన్నారు. కూలీలకు ఎంతో ఆసరగా ఉన్న ఉపాధిని మరింత పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పీడీ వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షుడు సూరి, ఉపాధ్యక్షులు వెంకటేశు, ఎర్రినాగప్ప, భాస్కర్, నాగలింగ, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయండి

పేదల సాగు చేసుకున్న భూములకు సాగు పట్టాలు ఇవ్వాలని అనంతపురం ఆర్డీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కూడేరు మండలంలోని సర్వే నెంబర్ 535లో సాగులో ఉన్న పేదలకు అసైన్మెంట్ కమిటీలో సాగుపట్టాలి ఇవ్వాలన్నారు. వీటితో పాటు కూడేరు, శింగనమల, బుక్కరాయసముద్రం, పుట్లూరు, గార్లదిన్నె మండలంలో భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

కబ్జా అవుతున్నా పట్టించుకోరా..?

◆ మేయర్, కమిషనర్‌పై కార్పొరేటర్ల ధిక్కార స్వరం
◆ వాడీవేడిగా అనంత కౌన్సిల్ మీట్
◆ అన్యాక్రాంతమైన సెంట్రల్ పార్కు, మున్సిపల్ స్థలాల స్వాధీనంపై చర్యలకు పట్టు
◆ తమకు విలువ ఇవ్వడం లేదని మహిళా కార్పొరేటర్ల ఆవేదన

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

సమస్యలపై అధికారులను నిలదీస్తున్న కార్పొరేటర్లు

అనంతపురం నగరం పరిధిలో అన్యాక్రాంతమైన సెంట్రల్ పార్క్ స్థలం, కబ్జాకు గురైన మున్సిపల్ కార్పొరేషన్ స్థలాల స్వాధీనంపై చర్యలకు కార్పొరేటర్లు పట్టుబట్టారు. గత ఆరు నెలల క్రితం నిర్వహించిన సమావేశంలో సైతం ఇదే అంశంపై సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు జరిగిన సమావేశంలో కూడా మళ్లీ అదే అంశం చర్చకు వచ్చింది. కార్పొరేషన్ స్థలాలు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోరా అంటూ మేయర్, కమిషనర్‌ను కార్పొరేటర్లు ప్రశ్నించారు. అనంతపురం కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మేయర్ మహ్మద్ వసీం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. గత మార్చి నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కార్పొరేటర్ నాగమణి, సైపుల్ల బేగ్ వాసంతి లక్ష్మిరెడ్డి, అబూ సాలేహ తదితరులు అధికారులను నిలదీశారు. దీనిపై వివరణ ఇస్తూ కార్పొరేటర్లకు సర్ధిచెప్పేందుకు మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మిలు శతవిధాలా ప్రయత్నించారు. కమలానగర్‌లోని రోటరీక్లబ్ స్థలం మున్సిపాల్టీదేనని దాన్ని సేవాభావంతో కాకుండా, విద్యా వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నారని స్టాండింగ్ కమిటీ సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. దీనిపై కమిషనర్ భాగ్యలక్ష్మి వివరణ ఇస్తూ ఈ స్థలం మున్సిపాల్టీదే అయినా, అక్కడ పాఠశాల నిర్వహించేందుకు గతంలో కమిషనర్ అనుమతి ఇచ్చారనే లేఖను వారు చూపుతున్నారని సమాధానం ఇచ్చారు. సెంట్రల్ పార్కు ఆక్రమణలపై కూడా కమిషనర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సమాధానంపై సంతృప్తి చెందని పలువురు కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కబ్జా అయిన స్థలాన్ని తక్షణం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ అబుసాలేహ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, కార్పొరేషన్ ఆస్తులను కాపాడమని తాము పదేపదే అడుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ లక్ష్మీదేవి పలు సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కార్పొరేటర్ల మాట వినని పరిస్థితి ఉందన్నారు. తాము వార్డుల్లో సమస్యలను పరిష్కరించలేక ప్రజల చేత విమర్శలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు వేయమని అడుగుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడమే వృథా అన్నారు. డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి సూపరింటెండెంట్ ఇంజినీర్ నాగమోహన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమత స్కీం కింద వాటర్ యాక్షన్‌ప్లాన్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారు చేసే అంశంలో కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. జనశక్తి నగర్ మురుగు కాలువ నిర్మాణంపై కౌన్సిల్‌ను తప్పుదోవ పట్టిస్తూ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుకూలంగా నివేదిక తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పనితీరు మార్చుకుని ప్రజలకు సహాయపడేలా విధులు నిర్వహించాలని సూచించారు. నగరంలోని అంకాలమ్మ పొదుపు సంఘం, సుబ్రమన్నేశ్వర పొదుపు సంఘంలో రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు కుమ్మక్కై పొదుపు సొమ్మును స్వాహా చేశారని చేశారని కార్పొరేటర్లు శ్రీనివాసులు, ధనలక్ష్మిలు తెలిపారు. దీనిపై మెప్మా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇవ్వటానికి సిద్ధమవగా మేయర్ ఆదేశాలతో ఆగిపోయారు. 44వ డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యను కార్పొరేటర్ ప్రస్తావిస్తూ జీరో ఎండ్ రోడ్డులో తాగునీరు సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య సేవలు

ఎమ్మెల్యేలు జొన్నలగడ్డ పద్మావతి, కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పేద ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా, ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్న ఏకైక సిఎం జగన్ అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. స్థానిక గ్రామ సచివాలయం-5లో బుధవారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం మందుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్ణ, తహశీల్దార్ రమాదేవి, సర్పంచి పార్వతి, ప్రజాప్రతి నిధులు, మండల అధికారులు, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొండయ్య, తహశీల్దార్ మారుతి, జడ్‌పిటిసి మల్లికార్జున, వైద్యాధికారులు, విస్తరణ అధికారి రంగనాయకులు, సచివాలయ సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నార్పల : స్థానిక బాలికల గురుకుల పాఠశాల వెనుక వైపు ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, తహశీల్దార్ హరికుమార్, సర్పంచి సుప్రియ, ఉపసర్పంచి శ్రీరాములు, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వత్థనాయుడు, కార్యదర్శి పరశురాముడు, చరణ్, వైద్యులు ప్రవీణ్‌కుమార్, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకొని దినదినా భివృద్ధి చెందాలని ఎంపిడిఒ షకీలాబేగం సూచించారు. మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో సర్పంచి శకుంతల ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గర్భిణులు, చిన్నారులతో పాటు పలువురికి వైద్య సేవలతో పాటు మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సుల్తాన్, జ్యోతి, మున్వర్‌రాజ్, ఎంపిటిసి శ్రీదేవి, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా, వైసిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి నాయుడు, శివ, లోకేష్, వీఆర్వోలు రామన్న పాల్గొన్నారు.

ఉరవకొండ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించినట్లు విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పవతి భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అంతకుముందు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం కిట్లను పరిశీలించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ ఈరమ్మ, వైద్యాధికారులు హరినాథ్‌రెడ్డి, అరుణకుమారి, ఇఒఆర్‌డి సత్యబాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : జగనన్న ఆరోగ్య సురక్షతో క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంపిడిఒ యోగానందరెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని కోమటికుంట్ల సచివాలయంలో డాక్టర్ శివాని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

రాయదుర్గంలో 'జగనన్న సురక్ష'లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు, దర్గాహొన్నూరులో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

చికిత్స పొందుతూ ఆర్మీ జవాన్ మృతి

ప్రజాశక్తి-గార్లదిన్నె

మండల పరిధిలోని ముంటిమడుగు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గజ్జల సుధాకర్ (25) బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. జమ్మూకాశ్మీర్‌లో ఆర్మీ జవాన్‌గా పని చేస్తున్న సుధాకర్ గత సెప్టెంబర్‌లో సెలవుపై సొంతగ్రామం చేరుకున్నాడు. ఈ నెల 6వ తేదీ అనంతపురం నుంచి గార్లదిన్నె వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా బుక్కరాయసముద్రం మండలం బి.కొత్తపల్లి వద్ద వేగంగా డివైడర్‌ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బంధువులు బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడికి తండ్రి శ్రీరాములు, తల్లి గంగమ్మ, భార్య ప్రియాంక ఉన్నారు.

సుధాకర్ (ఫైల్ ఫోటో)

పోలీస్ స్టేషన్‌లో భారీకేడ్లను అందజేస్తున్న అమిగాస్ కంపెనీ ప్రతినిధులు

అమిగాస్ కంపెనీ ఆధ్వర్యంలో భారీకేడ్ల వితరణ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

జాతీయ రహదారిపై ప్రమాదాలను నియంత్రించేందుకు అమిగాస్ మైన్స్ అండ్ మినరల్స్ కంపెనీ ప్రతినిధులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రూ. 1.5 లక్షల విలువ చేసే 10 భారీకేడ్లను సిఐ శంకరరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులకు అప్పగించారు. వీటిని ప్రమాద ఘంటికలుగా మారిన మిడుతూరు, గుత్తిఅనంతపురం, గేట్స్ కళాశాల, అప్పేచెర్ల, క్రిష్టిపాడు, వీరేపల్లి సమీప ప్రాంతాల్లో ఉంచనున్నట్లు సిఐ తెలిపారు. ప్రమాదాల నియంత్రణకు భారీ కేడ్లు అందజేసిన అమిగాస్ కంపెనీ ప్రతినిధులను పోలీసులు అభినందించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని జంతలూరు 14వ బెటాలియన్‌లో పని చేస్తూ మృతి చెందిన కానిస్టేబుల్ ఉదయ్‌భాస్కర్ భార్యకు బుధవారం కమాండెంట్ గంగాధర్ రావు కార్పస్ ఫండ్ కింద రూ. 50వేల చెక్కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్, కారుణ్య నియామకం కింద జాబ్ తొందరగా వచ్చేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎఐ విజయ్ కుమార్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల

రాయదుర్గం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నవంబర్ 7వ తేదీ హైదరాబాద్‌లో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆ సమితి జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ బుధవారం రాయదుర్గంలో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ మందకృష్ణ తలపెట్టిన విశ్వరూప మహాసభకు జిల్లాలోని మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెన్నప్ప, శివరాజ్, మల్లేష్, కోటి, భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

'రైతులను దగా చేసిన ప్రభుత్వం'

ప్రజాశక్తి-పుట్లూరు

వైసిపి ప్రభుత్వం రైతులను అన్ని విధాలా మోసం చేస్తుందని టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శన్‌నాయుడు విమర్శించారు. పుట్లూరులో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అని చెప్పి కేవలం 4 గంటలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మండలంలో హార్టీకల్చర్ పంటలు, మొక్కజొన్న పంటలు చేతికొచ్చే సమయంలో కేవలం 4 గంటలు విద్యుత్ ఇస్తే రైతులు పంటలు ఎలా కాపాడుకోవాలని మండిపడ్డారు. ఇకనైనా 9 గంటల విద్యుత్ ఇవ్వాలని, లేకపోతే టిడిపి ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే రైతులకు, పంటలకు ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ఉచిత గర్భకోశ చికిత్సాశిబిరం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పేయి దూడలు మాత్రమే ఇవ్వగలిగే లింగ నిర్ధారిత వీర్యం వినియోగం కోసం బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి వారి దత్తత గ్రామమైన ఈస్ట్ నర్సాపురంలో ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి డా. కిరణ్‌కుమార్‌రెడ్డి సమీకృత దాణా వినియోగం, ఉపయోగం గురించి వివరించారు. డా. కె.మాధవి మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సమస్యల నిర్ధారణ కోసం మినరల్ మిక్స్‌ను రోజువారీ పద్ధతిలో అలవాటు చేయాలని తెలియచేస్తూ రైతులకి వాటిని అందజేశారు. శిబిరంలో డా. కిరణ్‌కుమార్‌రెడ్డి, డా. మాధవి ప్రభు మిత్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె అధికారులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న విద్యుత్ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన సంఘటన బుధవారం మండల పరిధిలోని మిడుతూరు సమీపంలో 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు.. గుత్తి మండలం సూరసింగనపల్లి గ్రామానికి చెందిన వసంత్‌కుమార్ (49) గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ విద్యుత్తు ఉపకేంద్రంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులకు హాజరై బుధవారం విధులు ముగియడంతో ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా మిడుతూరు వద్దకు రాగానే ముందు నిలుచున్న కంటైనర్ వాహనాన్ని ఢీకొనడంతో తలపగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి అతని వద్ద లభించిన ఆధార్‌కార్డు ఆధారంగా బంధువులకు సమాచారం ఇవ్వగా అతడి భార్య బేబి, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

వసంత్‌కుమార్ (ఫైల్ ఫోటో)

హత్యాయత్నం కేసులో 11 మంది అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు

హత్యాయత్నం కేసులో 11 మంది నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటశివారెడ్డి తెలిపారు. అందుకు సంబంధించి బుధవారం డీఎస్పీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామంలో గత నెల వినాయక చవితి నిమజ్జనం ఊరేగింపులో ఉప్పర కేశప్ప కుమారుడు ఉప్పర రాజు, బండమాల రాయుడు కుమారుడు బండ ధనుష్ మధ్య గొడవ జరిగింది. ఇది మనసులో పెట్టుకొని ఉప్పర రాజు వారి బంధువులతో కలిసి బండమాల రాయుడు కుటుంబ సభ్యులపై మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచారు. బండ ధనుష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్నారు. ఆ కేసులో నిందితులైన 11 మందిని అరెస్టు చేసి రిమాండ్ పంపారు. సమావేశంలో సిఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ జనార్ధన, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు నష్టం

ప్రజాశక్తి-ఆత్మకూరు

వ్యవసాయ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి రైతుల నడ్డి విరుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రైతుల కోసం ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెడుతుంటే వ్యవసాయ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అవి అందని ద్రాక్షలా మారుతున్నాయని మండల రైతులు వాపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం రైతు భరోసాను అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఈ బుక్ క్రాపింగ్ చేపట్టారు. అయితే అధికారులు నియమ, నిబంధనల ప్రకారం ఆ ప్రక్రియ చేపట్టకపోవడం వల్ల రైతు భరోసా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా మండల వ్యాప్తంగా ఆర్‌బికెల్లో సిబ్బంది, అధికారులు పంట కోత ప్రయోగాలు కానీ, ఈ క్రాప్ బుకింగ్ కానీ, నియమ, నిబంధనాల ప్రకారం చేయకపోవడంతో, పంట నష్టం వాటిల్లిన రైతులు పూర్తి స్థాయిలో నష్టపోతున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు. మరికొన్ని గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెల్లో అధికారులు, సిబ్బంది చేయి తడిపనిదే పంటబీమా, రైతు భరోసా, తదితర పథకాలు అందవనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పిటిషనర్ల సమస్యలు పరిష్కరించాలి : ఎస్పీ

ప్రజాశక్తి-గుత్తి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషనర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్ ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు రికార్డులను తనిఖీ చేశారు. వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చిన పిటిషనర్లతో సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ పిటిషనర్ల సమస్యలపై జాప్యం చేయరాదన్నారు. సిబ్బంది సహకారంతో కేసులను తగ్గించాలన్నారు. 174, మిస్సింగ్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చోరీలను అరికట్టేందుకు గస్తీని ముమ్మరం చేయాలన్నారు. సెబ్ అధికారుల సమన్వయంతో నాటుసారా, మద్యం అక్రమ రవాణాపై దాడులను పెంచాలన్నారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహనదారులు, ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎస్పీ వెంట సిఐ ఎం.వెంకటరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయడమే ధ్యేయం

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే ధ్యేయంగా నిస్వార్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని ఎంఇఒ ఈశ్వరప్ప పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం సంస్థ వ్యవస్థాపకులు వెంకట్ గురుజీతో కలిసి ఎంఇఒ 'ఊరగాద్రి బాలోత్సవం-2023 ఆడుకుం దాం రా' కరపత్రాలను విడుదల చేశారు. ఎంఇఒ మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు 3 విభాగాల్లో 18 అంశాలపై సెలవు దినాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 27వ తేదీ లోపు నిస్వార్థ సేవా సంస్థ సమన్వయకర్త సునీతరెడ్డిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



పోటీల కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఇఒ ఈశ్వరప్ప

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-బెళుగుప్ప

స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తు దసరా నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ పి.మల్లారెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలుగా ఎన్నికైన ఉపాధ్యాయులు కె.చెన్నబసయ్య(బూదవర్తి), రాజశేఖర(బెళుగుప్ప), రఫీ(జడ్పిహెచ్‌ఎస్, బెళుగుప్ప), ఎర్రిస్వామి(గంగవరం), సంగప్ప(విరుపాపల్లి) పండుగ విశిష్టత, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. దసరా పండుగ సందర్భంగా జరుపుకొనే నవరాత్రులను పిల్లలు నృత్య రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమ, శివారెడ్డి, ఎస్.నాగరాజు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

పక్కాగా ఓటరు నమోదు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయడానికి అందరూ కష్టపడి పని చేయాలని ఎన్నికల అధికారి కేశవనాయుడు ఆదేశించారు. ఓటరు నమోదుపై బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అనంతపురం ఎన్నికల అధికారి కేశవనాయుడు మాట్లాడుతూ మండలంలో ఓటరు నమోదు కార్యక్రమం నిష్పక్షపాతంగా చేపట్టాలన్నారు. అందుకు బిఎల్‌ఒలు సహకరించాలని సూచించారు. మృతి చెందిన వారి ఓటరును మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంతో మాత్రమే తొలగించాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఓటరు నమోదు కార్యక్రమం పూర్తి చేయడం మన కర్తవ్యమని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, బిఎల్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేశవనాయుడు

ఆర్థరైటిస్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

ఆర్థోపెడిక్ సర్జన్ డా॥బండి అచ్యుతప్రసాద్
నేడు అంతర్జాతీయ ఆర్థరైటిస్ దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్థరైటిస్‌ను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోకపోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు తలెత్తుతాయని నగరంలోని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. బండి అచ్యుతప్రసాద్ హెచ్చరించారు. అక్టోబర్ 12వ తేదీ అంతర్జాతీయ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా ఆయన పలు విషయాలు వెల్లడించారు. మనిషి శరీరంలో 'కీళ్లు' అత్యంత కీలకమైనవన్నారు. ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. గతంలో 50-60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నామన్నారు.

ఆర్థరైటిస్ అంటే..?

కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటారు. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడుతుండటం దాని ప్రత్యేకత. అయితే 40-45 ఏళ్ల మధ్య మృదులాస్థి పునరుత్పత్తి తగ్గడం మొదలవుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేకపోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యుపరమైన కారణాలూ ఉంటాయి. సరైన ఆహారం, సరైన కదలిక లేకపోవడం వల్ల కూడా ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, యాంకైలోసింగ్ స్పాండిలైటిస్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. బీపీ, షుగర్ ఎలాగో ఈ 2 రకాల ఆర్థరైటిస్‌లు వస్తే జీవితాంతం మందులు వాడాల్సిందే. 30 ఏళ్ల మనిషి రోజుకు కనీసం 3 కిలోమీటర్లు నడవాలి. 8 గంటలు పనిచేయాలి. వారానికి కనీసం 3 రోజులు వ్యాయామం చేయాలి. పొగ తాగకూడదు. బరువు పెరగకుండా చూసుకోవాలి. ఆర్థరైటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే కాళ్లు వంగిపోతాయి. బలహీనమవుతాయి. ఎముకలు విరిగిపోతాయి. ఈ దశలోనే సాధారణంగా ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు నాశనం : డీఎస్పీ

ప్రజాశక్తి-గుత్తి

ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని తాడిపత్రి డీఎస్పీ సిఎం.గంగయ్య హెచ్చరించారు. పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టరీత్యా నేరం అన్నారు. ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదై శిక్ష పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ర్యాగింగ్ మత్తులో పడకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె. పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపల్ సురయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ గంగయ్య

నాణ్యమైన విత్తన పప్పుశనగ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-బెళుగుప్ప

రబీ సీజన్‌కు రైతులకు నాణ్యమైన విత్తన పప్పుశనగ పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఆమె బుధవారం స్థానిక వినాయక సీడ్స్ గోదామును సందర్శించి రికార్డులను పరిశీలించారు. విత్తన పప్పుశనగ నాణ్యత, మొలకల శాతంపై రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసిన వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను సూచించారు. విత్తన పప్పుశనగ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎఒ పృథ్వీసాగర్, వ్యవసాయాధికారి వాసుకీరాణి, టెక్నికల్ అధికారి రాకేష్‌నాయక్, ఎంపిఇఒలు ఉన్నారు.

మొలకల శాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన ఆముదం, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసేందుకు నియోజకవర్గంలోని ఆర్‌బికెల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బుధవారం అమరావతిలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఈ సందర్భంగా విశ్వ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో వేరుశనగ, కందులు, ఆముదం, మొక్కజొన్న, పత్తి, వరి, ఉలవలు, మిరప, తదితర పంటల సాగు వివరాలను మంత్రికి వివరించారు. ప్రధానంగా ఆముదం, మొక్కజొన్న పంటలను రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పెద్దిరెడ్డి ఉన్నారు.

మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శరత్‌చంద్ర

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎస్ఐగా పని చేస్తూ విఆర్‌లో ఉన్న ఎస్ఐ శరత్‌చంద్ర బుధవారం పెద్దపప్పూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ ఖాజాహుస్సేన్ జిల్లా హెడ్ క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఫ్యాక్షన్ ప్రేరేపిత కార్యక్రమాలు, మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకాలపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

బాధ్యతలు చేపడుతున్న ఎస్ఐ శరత్‌చంద్ర

అదనపు జూనియర్ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ప్రకటన
IN THE COURT OF THE Addl JUNIOR CIVIL JUDGE.HINDUPUR
O.S.No 464/2021
Between:-
Ashok Kumar ...Plaintiff
V/S
Smt. Pavithra and others ...Defendants
2వ ప్రతి వాదికి సమన్లు
2) Smt Sai Shilpa W/o K.Prathap Reddy R/o D no 3-7 Linganapalli (V) now at 402 Diya paredise opartment Anathapuramu Town and district అను నీకు తెలియజేయడం ఏమనగా నీవు మరియు ఒకటవ ప్రతి వాది కలిసి నా కక్షిదారుని పై దావా యందు కనబర్చిన షెడ్యూల్ దాఖల ఆస్థిని విక్రయించుటకు ఒప్పుకొని అగ్రిమెంటు వ్రాయించి ఇచ్చారు. ఆ విషయం నా కక్షి దారుడుపై కోర్టు యందు దావా వేసినాడు. కావున నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నా పై కోర్టు ఎదుట 03-11-2023న నీవు ఉదయం 10-30గంటలకు ప్రత్యేక్షము గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెల్పుకోవచ్చును. లేదా నీ పరోక్షమున పై కోర్టు వారు పై దావాను పరిష్కరించుదరని ఇందుమూలముగా తెల్పడమైనది.
(By the order of the court)
Sri.G.R. SIDDU
ADVOCATE FOR PLAINTIFF

మహారాజశ్రీ కర్నూలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
ఎం.వి.ఓ.పి నంబర్ 402/2021
కె.గురుస్వామి. ...అర్జీదారు
(ఎదురు)
పి.శ్రీనివాసరెడ్డి వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంట్ కు నోటీసులు
3) బోయ జింకల గంగ తండ్రి బి.ముత్యాలప్ప R/O ననసకోట గ్రామము, రామగిరి మండలం, అనంతపురం జిల్లా.
పై నెంబరు ఎం.వి.ఓ.పిలో అర్జీదారు 28-9-2015వ తేదీనా రోడ్డు ప్రమాదంలో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారముగా రూ.2,00,000/-లు, ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ పైకోర్టులో అర్జీ దాఖలు చేసినాడు ఇందులో 3వ రెస్పాండెంట్ అయిన నీకు ఆక్షేపణ ఉన్న 09/11/2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
ఏ. శ్రీనివాసభట్,
అర్జీదారు పరం అడ్వకేట్, కర్నూలు.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు, గుత్తి
ఓ.ఓ.పి.నెం.1/2022
Between:
అఫీషియల్ రిసీవర్, అనంతపురము వారు ...అర్జీదారు
ఎదిరి
1.తలారిచెరువు షాహిద బేగం
2.కేతిరెడ్డి వెంకట రామి రెడ్డి ...రెస్పాండెంట్లు
మొదటి రెస్పాండెంట్ కు నోటీసు
మొదటి రెస్పాండెంట్ అనగా, తలారిచెరువు షాహిద బేగం, w/o లేటు T.చిన్న ఫక్రుద్దీన్, ముస్లిం, వయసు సుమారు 50 సంవత్సరములు, వృత్తి వ్యాపారము, తలారిచెరువు గ్రామం, ఊరుచింతల పోస్ట్, తాడిపత్రి మండలము, అనంతపురము జిల్లా వారికి ఇందు మూలముగా తెలియచేయటము ఏమనగా, అర్జీదారు మీ పైన మరియు రెండవ రెస్పాండెంట్ పైన, పై కోర్టు నందు మీరు రెండవ రెస్పాండెంట్ పేరిట 04-08-2015 తేదీన షెడ్యూల్ ఆస్తి కి సంబంధించి వ్రాయించి ఇచ్చిన విక్రయ పత్రము No:4989/ 2015 రద్దు కోరుతూ దావా దాఖలు చేసివున్నారు. సదరి దావా నందు మీరు నోటిసు తీసుకొనకుండా జాప్యము చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు దినపత్రిక మూలకముగా ఈ నోటిసు జారి చెయ్యటము అయినది. కావున మీరు 20-10-2023 తేదీన ఉదయము 10-00 గంటలకు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్ట్ వారి యెదుట హాజరుఅయి మీ అక్షేపణలు తెలియచేసుకోనవలసి ఉన్నది, లేనియెడల మీ పరోక్షమునందు కోర్ట్ వారిచే రికార్డుల మేరకు ఉత్తరువులు జారి చేయటము జరుగును.
Residential house bearing D.No.2/909-10-C, with Assessment No. 3985, situated with in RD of Ananthapjuramu, SRD of Tadipatri and forming part of Sy. No. 784-A of Tadipatri Village Fields located in 2nd ward, Jayanagar colony and having main door way towards South.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
Z.SATHEESH, Advocate, Gooty

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాల్టీలోని గుత్తి R.S లో ఉన్న డోర్ నెం:9/605 లో జీవనము చేయుచున్న చిట్టిపోతుల మారెన్న గారి కుమారుడు చిట్టిపోతుల వెంకటేశులు సంబంధించిన ఒరిజినల్ విభాగ దస్తావేజు డాక్యుమెంట్ నెం:329/2004 ఆఫ్ గుత్తి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ తీసుకున్నాను. గుత్తి నుండి అనంతపురం వెళ్లేందుకు ఆర్.టి.సి బస్టాండ్‌లో ఉండగా డాక్యుమెంటు పోయినది. డాక్యుమెంట్ దొరికిన వారు వెంటనే ఈ నెంబరుకు ఫోన్ చేయగలరని మనవి.
సెల్ నెం:9704195012, సి.వెంకటేశులు

నేడు సామూహిక గృహప్రవేశాలు

బుక్కరాయసముద్రం : ప్రభుత్వ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం లేఔట్ నెంబరు-6లో గురువారం (నేడు) సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం ఉంటుందని ఆ శాఖ మండల ఇంజినీరింగ్ అధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బియ్యం, మట్టి సేకరణ

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్య సౌమ్య నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థు లందరూ ఆకుతోటపల్లె పరిసర ఇళ్ల నుంచి బియ్యం, మట్టి పోగుచేసి నెహ్రూ యువ కేంద్రం కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్కేయు కాప్స్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.సోమశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.మురళీధర్ రావు పాల్గొన్నారు.

మాజీ సర్పంచికి ఎమ్మెల్యే పరామర్శ

పుట్లూరు : పుట్లూరు మాజీ సర్పంచి, వైసిపి సీనియర్ నాయకులు భూమిరెడ్డి రామకేశవరెడ్డి అనారోగ్యం తో అనంతపురం నగరంలోని సవీరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం ఆసుపత్రికి చేరుకొని పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితుల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో గూడూరు ఎంపిటిసి బి.నాగార్జునరెడ్డి, తదితరులు ఉన్నారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడులు

ఉరవకొండ : విత్తన శుద్ధి చేసి తర్వాత విత్తనం వేస్తే రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చని ఎఒ శుభకర్ సూచించారు. ఎఒ బుధవారం పప్పుశనగ పొలాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చా రు. అనంతరం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల, ఆమిద్యాల రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించి రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతూ ఇకెవైసి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మీనాక్షి, ఆంజనేయులు, నీలిమ, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ పప్పుశనగ పంపిణీ

అనంతపురం : జిల్లాలో రబీ సీజన్‌లో సాగు చేసేం దుకు రైతులకు అవసరం అయ్యే పప్పుశనగను బుధవారం నాటికి 14,500 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. జిల్లాకు 27,266 క్వింటాళ్లు కేటాయించగా ఇప్పటివరకు 16,031 మంది రైతులు రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. రైతులు పేర్లు నమోదు చేసుకున్న ప్రకారం 22,925 క్వింటాళ్లు అవసరమవుతాయన్నారు. ఇందులో 18,880 క్వింటాళ్లను రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ ఉంచామన్నారు. ఇందులో బుధ వారం నాటికి 14,500 కింటాళ్లను రైతులకు అందించినట్లు చెప్పారు.

పాల్తూరులో దోమల నివారణకు ఫాగింగ్

ఉరవకొండ : విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో బుధవారం సర్పంచి బ్యులారాణి రాజ శేఖర్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ పర్యవేక్షణలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో మురికినీటి గుంటల్లో బ్లీచింగ్ పౌడర్, మందుల పిచికారి, ఫాగింగ్ చేపట్టారు. మురికి నీటి కాలువలను శుభ్రం చేసి చెత్త చెదారం తొలగించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజశేఖర్, వైద్య సిబ్బంది, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

ఆత్మకూరు : ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు వేతనం చెల్లించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమణారెడ్డి, వై.రవి బుధవారం కోరారు. మండల పరిధిలోని సనప గ్రామంలో బుధవారం వారు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయిలు, డిఎ అరియర్స్, సరండర్ లీవ్ ఎన్ క్యాష్‌ను ఏళ్ల తరబడి ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు అసహనానికి గురవుతు న్నారన్నారు. ఉద్యోగోన్నతి పొందిన కొందరు ఉపాధ్యాయులకు, ఎంఇఒ-2 లకు ఇప్పటి వరకూ వేతనాలు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వం దసరా పండుగకు ప్రకటించిన డిఎకు సంబంధించి జిఒ విడుదల చేయాలని, తక్ష ణమే వేతనాలు, బకాయిలు చెల్లించాలని కోరారు.

మండల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్టీటీ ఎకాలజీ సెంటర్లో జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు గడువులోపు నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలకు పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నిశాంత్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డీఎల్డీవో శంకర్, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, డీపీఒ ప్రభాకర్ రావు, డిఇఒ నాగరాజు, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, తహశీల్దార్ ఫణికుమార్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల పరిశీలన

కళ్యాణదుర్గం మండలంలోని తూర్పుకోడిపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని కలెక్టర్ గౌతమి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరాల్లో ఓపి డేటా ఎంట్రీ అనేది అత్యంత ముఖ్యమన్నారు. శిబిరాల్లో రోగులకు మందులు లేవని చెప్పి పంపించేస్తున్నారని, మందుల పంపిణీ కేంద్రంలో ఫార్మసిస్టు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. శిబిరాలకు వచ్చిన వారికి నీళ్లు, మందులు అందించాలన్నారు. ఐసిడిఎస్ కింద అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రతి ఒక్కరికి పూర్తిగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డా॥ ఈబీ.దేవి, ఆర్డీవో నిశాంత్ రెడ్డి, డాక్టర్లు ఎస్.విజయేంద్ర, ప్రత్యూష, స్పెషలిస్ట్ డాక్టర్లు శివకుమార్, రూప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఓబులమ్మ, తహశీల్దార్ ఫణికుమార్ పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

మాట్లాడుతున్న కె.అబుబాకర్

పేదల జీవనోపాధి కోసమే వక్ఫ్ భూమి

ప్రజాశక్తి-గుత్తి

పేదల కుటుంబాల జీవనోపాధి కోసమే వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమిని వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా లీజుకు అడిగారని ఏపీ రాష్ట్ర పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు కె.అబుబకర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్సేన్ పీరా స్వార్థం కోసం భూమిని అడగలేదన్నారు. పదిమందికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఎకరం వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని లీజుకు ముస్లిం మత పెద్ద, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్లా హైను అగ్రిమెంట్ చేయాలని కోరారన్నారు. దీనిపై ఆయన కాలయాపన చేయడం తగదన్నారు. ప్రభుత్వ ఖాజీకి వక్ఫ్‌బోర్డు నిబంధనలపై అవగాహన లేదన్నారు. వైసిపి యువ నాయకుడు షఫీ మాట్లాడుతూ ప్రభుత్వ ఖాజీ తమను ముస్లింలు కాదని అనడంతోనే తన తండ్రి హుస్సేన్ పీరా ఆగ్రహంతో దూషించారని చెప్పారు. వక్ఫ్ బోర్డు భూములను ముస్లిం మైనార్టీలు, దూదేకులకు లీజుకు ఇవ్వొచ్చు అన్నారు. తమకు అగ్రిమెంట్ చేయకుండా ఖాజీ జాప్యం చేస్తుండడం వల్లే ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ముతవల్లి డి.షఫీ, సభ్యులు దాదాపీరా, మహమ్మద్, ముస్లిం మైనార్టీ కమిటీ నాయకులు సుంకం రఫీ, నూర్ నాయక్, రోప్, డి.మహబూబ్ బాషా, నూర్ మొహమ్మద్ పాల్గొన్నారు.

దుకాణం ఏర్పాటుకే అనుమతులు

ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ హై

ప్రజాశక్తి-గుత్తి

ఒక దుకాణం(బంకు) ఏర్పాటుకు మాత్రమే వక్ఫ్ బోర్డు స్థలాన్ని లీజుకు ఇచ్చేందుకు తమకు అధికారం ఉందని ప్రభుత్వ ఖాజీ సయ్యద్ అబ్దుల్ హై పేర్కొన్నారు. పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 525బిలో ఎకరా స్థలాన్ని 10 సంవత్సరాల పాటు లీజుకు అగ్రిమెంట్ రాసి ఇవ్వాలని వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా తమకు ఫోన్ చేశాడని చెప్పారు. ఈ అధికారం తమకు లేదని, వక్ఫ్ బోర్డ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పినా వినకుండా ఆయన బూతులు తిట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులకూ దిగాడన్నారు. ఈ వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం అయినవన్నారు. ఇందుకు ఆయన పట్టణంలోని జామియా మసీదులో ముస్లిం సోదరుల సమక్షంలో క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో చట్ట ప్రకారం అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఏపీ ఖాజీ అసోసియేషన్ ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్‌బాషా, జట్కా మాబు, అబ్రర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ ఖాజీ

ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

రాయదుర్గం : పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న హిజ్రాలు ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారుల నుంచి డబ్బు డిమాండ్ చేయవద్దని సిఐ లక్ష్మన్న సూచించారు. హిజ్రాలు కోరినంత మొత్తం ఇవ్వాలని తమను డిమాండ్ చేస్తున్నట్లు పట్టణంలోని వ్యాపారులు పోలీసులకు తెలిపారు. దీంతో సిఐ హిజ్రాలను స్టేషన్‌కు పిలిపించి పలు సూచనలు, సలహాలు చేశారు. వారు ఇచ్చినంత మొత్తం తీసుకోవాలని, అంతేకానీ పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం, వారి జేబులు, ప్యాకెట్లు చెక్ చేయటం, మొబైల్ ఫోన్ లాక్కోవడం, తదితర చర్యలకు పాల్పడరాదన్నారు. హిజ్రాల ప్రతినిధి రమాదేవి మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో కొందరు హిజ్రాలు అలా చేశారని, రాయదుర్గంలో అటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ విషయమై రాయదుర్గం లోని వర్తకులు ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై హిజ్రాలకు రూ. 100 నుంచి రూ. 200 మొత్తాన్ని ఇవ్వచ్చని అంతకుమించి ఇవ్వరాదని తీర్మానం చేశారు.

బాలికల హక్కులను కాపాడాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

బాలికల హక్కులను కాపాడటంతో పాటు అవగాహన కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ప్రముఖ సైకాలజిస్ట్, స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ట్రిపుల్ ఇ శాఖాధిపతి వై.సురేష్‌బాబు సూచించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుష బేధం లేకుండా సమానత్వం అవలంబించేలా మార్పు తీసుకురావాలన్నారు. బాల్యం నుంచే పిల్లల్లో సమానత్వం అలవర్చి బాలికలకు ఈత, కరాటే, సైక్లింగ్, ఇతరత్రా రంగాల్లో నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలన్నారు.

పుట్లూరు : స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థిని పావనికి ఒక రోజు హెచ్ఎంగా అవకాశం కల్పించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో బాలికలు పురుషులతో సమానంగా దూసుకెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం సీటులో విద్యార్థిని

పేదలపై విద్యుత్ భారాలు తగ్గించాలి

ప్రజాశక్తి-శింగనమల

పేదలపై విద్యుత్ భారాలు తగ్గించాలని కోరు తూ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మన పురు షోత్తమరెడ్డి డిమాండ్ చేశారు. శింగనమలలో ఆయన మా ట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుం టున్న వైసిపి ప్రభుత్వం రైతాంగానికి కోతలతో 4 గంటలు మాత్ర మే విద్యుత్ ఇస్తోందన్నారు. తక్షణమే పెంచిన ఛార్జీలు తగ్గించాలని, ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలు, ఇతర భారాలు రద్దు చేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీ వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

బుక్కరాయసముద్రం : విద్యుత్ కోతలు ఆపి పంట పొలాలను కాపాడండి అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామి డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు అతి తక్కువ సమయం విద్యుత్ సరఫరా ఇవ్వడం వల్ల రైతులు పంటలు ఎండిపోతున్నాయన్నారు. తాగునీటికి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం విద్యుత్ కోతలను ఆపకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

పెద్దవడుగూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని క్రిష్టిపాడు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద, సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతున్నాయన్నారు. అనంతరం ట్రాన్స్‌కో ఎఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకు లు నారాయణ, ఓబిరెడ్డి, పోలా రంగస్వామి, హుస్సేన్‌పీరా, అల్లా బకాష్, శేషగోపాల్, తదితరులు పాల్గొన్నారు.